ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 19-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పాఠశాలల్లో ఆంగ్లభాషతో పాటు మాతృభాషను కూడా ప్రోత్సహించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు.

2. అన్ని శాఖలు సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు , కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

3. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం సహా తొమ్మిది జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

4. ఆస్ట్రేలియాలోని పెర్త్ లో జరుగుతున్న వన్డే మ్యాచ్‌లో కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 4 వికెట్లు నష్టపోయి 47 పరుగులతో బ్యాటింగ్ చేస్తోంది.

కిషన్

తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తుల కంటే మంచి విద్యను అందించాలని , పిల్లల విద్య విషయంలో శ్రద్ధ వహించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. బడ్జెట్ స్కూళ్లలో చదువుకునే కార్మిక, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. ఆంగ్లంతో పాటు మాతృభాషను కూడా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పీఎన్

ముఖ్యమంత్రి

ప్రభుత్వ పథకాలు , అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు , కార్యదర్శులు, శాఖాధిపతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిన్న జరిగిన జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు , కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు మరింత చురుగ్గా పని

చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి నివేదికలు తెప్పించుకొని , పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు.

డెస్క్

జాబ్ మేళా

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు దాదాపు 150 కంపెనీలతో ఈనెల 25న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాలో SSCతో పాటు వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

బైట్... నల్లమద ఉత్తం కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి

పీటీసీ నల్గొండ

ఆకాశవాణి:

ఆకాశవాణి 90 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా , హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం నిన్న సాయంత్రం ‘భక్తి లలిత సంగీత విభావరి’ని ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన

ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీతకారులు డాక్టర్ కోమండూరి రామాచారి , ఆయన బృందం ఆలపించిన భక్తి , దేశ భక్తి , లలిత గీతాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రావు బాల సరస్వతి , దేవులపల్లి కృష్ణశాస్త్రి , పాలగుమ్మి విశ్వనాథం , బాలాంత్రపు రాజనీకాంతారావు, చిత్తరంజన్, చిల్లర భవానీ దేవి , ఇంద్రగంటి శ్రీకాంతశర్మ , డాక్టర్ సి నారాయణ రెడ్డి లాంటి ప్రముఖ సంగీత విద్వాంసులు , రచయితల గేయాలను ఈ కార్యక్రమంలో మరోసారి ప్రేక్షకుల ముందు ప్రదర్శించారు. ఇటీవల జాతీయ పురస్కారం అందుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ , చరణ్ అర్జున్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కీర్తి శేషులు రావు బాల సరస్వతి కి ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆకాశవాణి తెలంగాణ రీజినల్ ఛానల్ మేనేజర్ బి.హరిసింగ్ , దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ N V రమణ, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రాంతీయ విభాగాధిపతి M S మహేష్, కార్యక్రమ విభాగాధిపతి రమేశ్ సుంకసారి సహా పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- ఎంఎస్ఎల్

హోమియో

వైద్య, ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో వయోమిత్ర పేరుతో హోమియో వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ రామంతాపూర్ ప్రభుత్వ హోమియో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నోమ్యా తెలియజేశారు. వృద్ధుల ఆరోగ్య

సమస్యలకు చికిత్స, వైద్య సలహాలు ఇస్తామని చెప్పారు. ఈనెల 24 నుంచి వచ్చేనెల 8 వరకు ఆయా జిల్లాల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

సౌండ్ బైట్ - డాక్టర్ సౌమ్యా,

పీటీసీ – హైదరాబాద్

జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సవరణలు మన ఆర్థిక వ్యవస్థకు ఒక బూస్టర్ లాగా పనికొస్తాయని తెలుగు అసెట్స్ ఫౌండర్ శ్రీనివాస్ చీకటి అన్నారు. ఇన్సూరెన్స్ , బీమా పాలసీలకు జీఎస్టీ జీరో కావడం వల్ల ప్రజలకు ప్రీమియం తగ్గుతోందన్నారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

సౌండ్ బైట్ - శ్రీనివాస్ చీకటి

- GSG

మద్యం

రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల కేటాయింపులకు సంబంధించి దరఖాస్తుల దాఖలు గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 23 వరకు గడువు పెంచుతున్నట్లు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ప్రకటించారు. ఔత్సాహికుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తుల గడువు

పెంచుతున్నట్లు తెలిపారు. దీంతో ఈ నెల 23న జరగాల్సిన మద్యం షాపుల డ్రా వాయిదా పడింది. ఈనెల 27న కలెక్టర్ల సమక్షంలో ఈ డ్రా తీయనున్నారు.

డెస్క్ అండ్ ఆసిఫాబాద్

ఆర్టీసీ

RTC బస్సుల్లో ప్రయాణం సురక్షితం అని నల్లగొండ జిల్లా రెవిన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి అన్నారు. దసరా పండగ సందర్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన వారిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం తో కలిసి డీఆర్వో విజేతలకు చెక్కులు అందచేశారు.

పీటీసీ నల్గొండ

జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో తమలాంటి వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని , రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన ద్విచక్ర వాహనాల షో రూం యజమాని తమ్మిశెట్టి రాజు చెప్పారు.. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ.......

బైట్ - రాజు

పీటీసీ సిరిసిల్ల

అమ్రుత్

అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. కలెక్టరేట్ లో జరిగిన మొదటి స్టైక్ హోల్డర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్ సరిగా లేకపోతే భవిష్యత్తులోచాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చని అన్నారు. అందుకే అన్ని శాఖలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పీటీసీ నల్గోండ

వెదర్

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈరోజు అక్కడక్కడా వర్షం కురిసింది. అశ్వారావు పేటలో 3 సెంటీమీటర్లు, సత్తుపల్లి, మధిరలో ఒక సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయ్యింది. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి , రంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్ , వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈమేరకు ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎన్

పరిశీలన

విద్యార్థులు సమయం వృధా చేయకుండా ఇష్టపడి చదవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. నిన్న రాత్రి మిరుదొడ్డిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రాత్రి వేళల్లో విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం వండుతున్నారా , లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు క్రమశిక్షణ నేర్పించాలని , స్టడీ హవర్ , భోజనం, చదువులో సందేహాలు నివృత్తి చేయాలని అధ్యాపకులను ఆదేశించారు.

పీటీసీ సిద్దిపేట

వయో వృద్ధులు

అసిఫాబాద్ జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సీనియర్ సివిల్ జడ్జ్ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజా తెలిపారు. రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి న్యాయ సేవల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయవృద్ధుల సమస్యలపై ఈ కేంద్రం ద్వారా పరిష్కరించేందుకు కృషి జరుగుతుందని అన్నారు.

పీటీసీ ఆసిఫాబాద్

పోర్టల్

రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు IFMIS పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ఆధార్ కార్డు నెంబర్ ను , మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలని నిర్మల్ జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ తెలిపారు. ఈ వివరాలను అప్డేట్ చేసుకోనివారికి ఈనెల జీతం మంజూరు కాదన్నారు.

పీటీసీ నిర్మల్

పోటీలు

హన్మకొండలో జరిగిన ఐదవ జాతీయ స్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలు ముగిశాయి. మూడు రోజుల్లో జరిగిన 40 ఈవెంట్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి సంస్థల తరపున 937 మంది అథ్లెట్ లు ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి సహా ప్రతినిధులు పతకాలు అందించారు.

పీటీసీ వరంగల్

WOMEN'S CRICKET

ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ రోజు జరిగే మ్యాచ్ లో భారత్ - ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3

గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ నాల్గవ స్థానంలో ఉంది. కాగా నిన్న రాత్రి కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్ , న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ భారీ వర్షం కారణంగా రద్దయింది.

NSD

DAY IND VS AUS

మూడు వన్డే మ్యాచ్‌లసిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాలోని పెర్త్ లో జరుగుతున్న మొదటి మ్యాచ్‌లో కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 14 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 47 పరుగులతో బ్యాటింగ్ చేస్తోంది. అంతకుముందు, ఆస్ట్రేలియాజట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

NSD

వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నరక చతుర్థి సందర్భంగా రేపు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున 3.30 గంటల నుంచి పూజలు మొదలవుతాయని , సాయంత్రం నరకాసురవధ పురాణ కాలక్షేపం, ధనలక్ష్మి పూజ జరుగుతాయన్నారు.

పీటీసీ సిరిసిల్ల